
ప్రజాశక్తి
మంగళవారం 18 జూన్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





'ఇంటూరి'కి ఎపిటిఎఫ్ నాయకుల వినతి

ప్రజాశక్తి-కందుకూరు

ఎపిటిఎఫ్ కందుకూరు జోన్ బాధ్యులు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును కలిసి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా జిఒ 117 రద్దు చేయాలని, సమాంతరంగా తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో తరగతులు కొన సాగించాలని, యాప్‌లు తగ్గించాలని, పిఆర్‌సి ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయాలని కోరారు కార్యక్రమంలో ఎస్‌డి మునీర్ బాషా, తోట శ్రీ నివాసులు, అర్రిబోయిన వెంకటేశ్వర్లు, టి. బాల కోటయ్య, ఎమ్‌డి మెహరాజ్, ఎస్ఎం హబీబ్,టి చంద్రశేఖర్, టిబాలకష్ణ, కె వెంకటేశ్వర్లు,ఎస్‌కె .మధు, కెవి.ప్రసాద్,టి మల్లి ఖార్జున్ ఉన్నారు.



ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వైసిపి నేతలకు వలంటీర్లు షాక్..!

- ముఖ్యనేతలపై పోలీసులకు ఫిర్యాదు
- అధికారుల విచారణ
- 4,447 మంది రాజీనామాలు
- ప్రభుత్వ పెద్దల వద్ద రాయబారాలు

వైసిపి నేతలు కొందరు చేసిన పనికి సుమారు 4,500 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. గ్రామీణ , పట్టణాల్లో చిన్నపాటి పనితో కుటుంబాలకు కొంత పోషణ దొరికేది. ఎన్నికల సమయంలో వైసిపి ఎంఎల్‌ఎలు, ఇన్‌ఛార్జ్‌లు, స్థానిక నేతలు ఓట్ల రాజకీయం వారికి శాపంగా మారింది. జిల్లాలోని అన్ని మండలాల్లో సుమారు 4,447 మంది రాజీనామాలు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం మారడంతో తమ భవిష్యత్తు ఏమిటనే ఆందోళన చెందుతున్నారు. నెల్లూరు రూరల్‌తోపాటు, అనేక ప్రాంతాల్లో పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. ఫిర్యాదు తీసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు. తమ పని తమకు ఇవ్వాలని ప్రభుత్వ పెద్దల వద్దకు రాయబారాలు నడుతుపుతున్నారు. ప్రభుత్వం ఎలా స్పందిస్తుందోననే ఆందోళన అందరిలో కనిపిస్తోంది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి ఎంఎల్‌ఎలు, నేతలు చేసిన పనికి వలంటీర్ల భృతి కోల్పోయారు. వైసిపి ప్రభు త్వంలో గ్రామంలో ప్రతి 50 కుటుంబాలకూ ఒకరు. పట్టణ ప్రాంతాల్లో ప్రతి వంద కుటుంబాలకు ఒక వలంటీరు చొప్పున నియమించిన విషయం తెలిసిందే. ఇవి ప్రభుత్వ ఉద్యోగాలు, వైసిపి నేతల ఇచ్చిన చిన్నపాటి ఉద్యోగాలతో నేతల సిఫార్సులతో పోస్టులు పొందారు.జిల్లాలో 13,500 మంది వలంటీర్లు ఉండగా, అందులో 4447మంది రాజీనామా చేశారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమని బావించిన వలంటీర్లు మౌనంగా ఉన్నారు. మీకు ఉద్యోగం ఇచ్చేంది తాము అంటూ వలంటీర్లు చేత బలవంతంగా రాజీనామాలు చేయించారనే విరమ్శలున్నాయి. టిడిపి అధికారంలోకి వస్తే జీతం రూ.10వేలు ఇస్తామని ప్రచారం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చేది లేదు. రూ.10 వేలు ఇచ్చేది లేదంటూ వైసిపి నేతలు ప్రచారం చేశారు. దీంతో చేసేదేమి లేకుండా వలంటీర్లు రాజీనామాలు చేశారు. ఇప్పుడు వలంటీర్లు కన్నీళ్లు పెడుతున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఇస్తున్న రూ.5 వేలను రూ.10 వేలు చేస్తామని ప్రకటించారు. ఇప్పుడు టిడిపి అధికారంలోకి రావడంలో తమ పరిస్థితి ఏమిటో అర్ధంకాక టిడిపి నేతల చుట్టూ తిరుగుతున్నారు. జిల్లా వ్యాపితంగా 13,500 మంది వలంటీర్లు ఉన్నారు. అందులో 4405 మంది రాజీనామా చేశారు. 42 మంది వైసిపికి ప్రచారం చేయడంతో అధికారులు టెర్మినేట్ చేశారు. మొత్తం 4447 మందిని పక్కన పెట్టారు. అప్పట్లోనే ఎంపిడిఒలు రాజీనామాలకు ఆమోదం తెలిపారు. అత్యధికంగా ఆత్మకూరు రూరల్ 134 మంది, ఆత్మకూరు అర్బన్ 63, బుచ్చిరెడ్డిపాళెం 142, మున్సిపాలిటీ 116, చేజర్ల 174, దగదర్తి 149, ఇందుకూరుపేట 234, కలువాయి 152, కావలి రూరల్ 188, కావలి అర్బన్ 450, కొడవలూరు 156, కోవూరు 236, మనుబోలు 103, ముత్తుకూరు 203, నెల్లూరు రూరల్ 96, నెల్లూరు అర్బన్ 244, పొదలకూరు 109, సైదాపురం 107, వెంకటాచలం 183, విడవలూరు 212 మంది రాజీనామాలు చేశారు.



నగరంలో వలంటీర్ల ఆందోళన (ఫైల్)



నగరంలో సిఐకి పిర్యాదు చేస్తున్న వలంటీర్లు

వైసిపి నేతల చుట్టూ ఉచ్చు..!

వలంటీర్ల రాజీనామా విషయం ఇప్పుడు వైసిపి నేతలకు చుట్టుకుంటుంది. తమను బలవంతంగా రాజానామా చేయించారని వలంటీర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐదో నగర పోలీసు స్టేషన్ పరిధిలో వైసిపి నేత ఎం.గౌరీ, భర్త సురేష్‌పైనా స్థానిక నేతలపైనా ఫిర్యాదు చేశారు. చంటిబిడ్డలను తీసుకెళ్లి తమ కుడుపులుకొట్టారంటూ పోలీసుల ముందు వాపోయారు. నాలుగో నగర పోలీసు స్టేషన్ పరిధిలోనూ మరికొందరి వైసిపి నేతలకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు. జిల్లా వ్యాపితంగా అనేక నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రభుత్వం వలంటీర్లను కొనసాగిస్తామని చెబుతున్నా రాజీనామా చేసిన వారి విషయం మాత్రం ఏమిటనేది చెప్పడం లేదు. తమ భవిష్యత్తు ఏమిటో అర్ధంకాక వలంటీర్లు, టిడిపి పెద్దలను ఆశ్రయిస్తున్నారు.తమకు గ్రామాల్లో ఇదే జీవన భృతి అని తమను కొనసాగించాలంటూ కోరు తున్నారు. ప్రభుత్వ ఏ నిర్ణయం తీసుకుంటుదోనని ఎదురు చూస్తు న్నారు. ఒకటో తేదీ పింఛన్లు పంపిణీకి వలంటీర్ల అవసరం ఉడడంతో అదికారులు ఎలా చేస్తారోననే ఆందోళన నెలకొంది. ఒకొక్క పింఛన్ దారులకు రూ.7 వేలు పంపిణీ చేయాల్సి ఉంది. ఏం చేస్తారో చూడాలి.

బారాషాహిద్ దర్గా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ప్రజాశక్తి-నెల్లూరు

ఎంతో ఘన చరిత్ర గల బారాషహిద్ దర్గా అభివద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణ అభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి మంత్రి నారాయణ బారాషహీద్ దర్గాను సందర్శించారు. దర్గాకు విచ్చేసిన ఎంపి మంత్రులకు ముస్లిం మత పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపి, మంత్రులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు తమ ప్రభుత్వ హయాంలో బారాషహీద్ దర్గా అభివద్ధికి ఎంతో కషి చేశామని గుర్తు చేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అందరి సహకారంతో పక్కా ప్రణాళికలు రూపొందించుకొని భవిష్యత్తులో బారాషహిద్ దర్గాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కషి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరిపై అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, స్థానిక నాయకులు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆనం రంగమయూర్ రెడ్డి ఉన్నారు.



ప్రార్థనలు చేస్తున్న మంత్రులు



మంత్రి ఆనంను కలిసిన మంత్రి నారాయణ, ఎంపి వేమిరెడ్డి, ఇతర నేతలు

మంత్రి రామనారాయణరెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బాధ్యతలు స్వీకరించి తలి సారిగా నగరానికి చేరుకోగా జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు, జిల్లా అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. సోమవారం మంత్రి స్వగృహానికి చేరుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ హరినారాయణన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులు అంకిత భావంతో చదవాలి

ప్రజాశక్తి-గుడ్లూరు

పదో తరగతిలో ఎక్కువ మార్కులు సాధించడం కోసం కష్టపడిన విద్యార్థులు ఉన్నత చదువులు కోసం అంకితభావంతో చదవాల్సిన అవసరముందని గుడ్లూరు, బసిరెడ్డి పాలెం, రావూరు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టివి రామ్మోహన్రావు ,వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గుడ్లూరు అభ్యుదయ పాఠశాలలో యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్టు నిర్వాహకులు ఏర్పాటుచేసిన పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అభినందన సభలో సోమవారం ప్రసంగించారు. పదో తరగతి నుంచి కాలేజీలో చేరిన విద్యార్థులు పెడమార్గం పట్టకుండా అంకితభావంతో ఉన్నత చదువులు చదవాలన్నారు ప్రతిభ కనబరిచిన 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్టు నిర్వాహకులు అజయ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మండలంలో పదో తరగతిలో 580 మార్కులు సాధించిన గిరీష్ కుమార్‌కు 6000 ,576 మార్కులు సాధించిన భవ్యశ్రీ కి నాలుగు వేలు, 574 మార్కులు ప్రసాదిం చిన వేద వైష్ణవికి 3000 నగదు అందజేశారు. శ్రీ చైతన్య అభ్యుదయ స్కూలు ప్రిన్సిపాల్ దామా సోమా నాయుడు, కలగారెడ్డి, పదో తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న దృశ్యం



మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు ఆనం, నారాయణ

'తల్పగిరి' ఆలయాభివృద్ధికి కృషి : ఆనం

ప్రజాశక్తి-నెల్లూరు :నగర నడిబొడ్డున ఉన్న తల్పగిరి రంగనాథ స్వామి ఆలయ అభివద్ధికి ప్రత్యేకంగా కషి చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలిసి మంత్రి రంగనాథ స్వామిని దర్శించుకున్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన ఎంపి, మంత్రులకు మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామిని దర్శించుకున్న ఎంపి, మంత్రులకు అలంకారమండపంలో అర్చక స్వాములు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయంలోని అద్దాల మండపం, ఘాట్ ను ఎంపీ, మంత్రులు పరిశీలించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎంతో చారిత్రాత్మక ప్రాశస్త్యం గల రంగనాథ స్వామి ఆలయాన్ని మరింత అభివద్ధి చేసేందుకు అందరి సహకారంతో కషి చేస్తామని పేర్కొన్నారు. మరో మూడేళ్లలో ఆలయంలోని అద్దాల మండపం నిర్మించి వందేళ్లు పూర్తవుతుందని, అద్దాల మండపాన్ని అభివద్ధి చేసేందుకు, అద్దాల మండపంలో చారిత్రక నేపథ్యం గల చిత్రాలను తిరిగి అందంగా రూపొందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ అద్దాల మండపం, ఘాట్ అభివద్ధి పనులకు సంబంధించి త్వరలోనే అధికారులతో మాట్లాడి పనులు చేపట్టేందుకు కషి చేస్తామని చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నారని, ఇది మన అదష్టంగా భావించాలని చెప్పారు. కార్యక్రమంలోఆలయ చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ఈవో శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఉన్నారు.

'నారాయణ'లో ఫాస్ట్‌ట్రాక్ అత్యవసర సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

నారాయణ మెడికల్ కళాశాల హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ సేవలను మరింత వేగవంతం చేసేందుకు "ఫాస్ట్‌ట్రాక్" ఎమర్జెన్సీ సేవలను ప్రారంభించినట్లు ఆ వైద్యశాల అడిషనల్ మెడికల్ సూపరింటిండెంట్ డాక్టరు ఆర్. హరీష్ పేర్కొన్నారు. సోమవారం నారాయణ వైద్యశాలలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి "ఫాస్ట్రాక్" ఎమర్జెన్సీ సేవలను నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. హరీష్, ఆపరేషన్స్ హెడ్ రామారావు ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. నారాయణ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగాధిపతి డాక్టరు ఎస్. గోపాల్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా నారాయణ ఆస్పత్రిలో ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సేవలను మరింత వేగవంతం చేసేందుకు ఈ ఫాస్ట్ ట్రాక్ ఎమర్జెన్సీ సేవలను అందు బాటులోకి తీసుకొచ్చామన్నారు. అత్యవసర పరిస్థితులలో 24/7 రోగులకు వేగంగా వైద్య సాయం అందించేందుకు ఈ ఫాస్ట్రాక్ ఎమర్జెన్సీ సేవలు ఎంతో కీలక పాత్ర పోషిస్తా యన్నారు. అనంతరం ఆపరేషన్స్ హెడ్ రామారావు మాట్లాడుతూ అత్యవసర సమ యంలో చేయాల్సిన అత్యవసర సేవలు సమర్ధవంతంగా ఉన్నపుడే మెరుగైన వైద్య చికిత్సలు అందిం చవచ్చున్నారు. నారాయణ హాస్పిటల్ లోని అత్యవసర సేవల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 9037104108 ఫోన్ నంబరును 24/7 సంప్రదించవచ్చునని హాస్పిటల్ ఏజీఎం ఎ.సి శేఖర్ రెడ్డి తెలిపారు. నారాయణ హాస్పిటల్ అడినల్ మెడికల్ సూపరింటెండెంట్ డావ ఆర్. హరీష్ ఉన్నారు.



మాట్లాడుతున్న నారాయణ డాక్టర్లు



ముస్లిముల ఇంట ఉన్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

'ఇంటూరి'కి ఆత్మీయ విందు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని 7వ వార్డు సంతోష్ నగర్ లో ముస్లిం సోదరుడు ముయిద్ ఆహ్వానం మేరకు బక్రీద్ పండుగ రోజు వారి ఇంటికి వెళ్లిన ఎంఎల్ఏ శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు వారిచ్చిన ఆత్మీయ విందు స్వీకరించారు. అక్కడికి వచ్చిన ముస్లిములకు ఎంఎల్ఎ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిముల సమస్యలపై ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. టిడిపి నాయకులు షేక్ రూబీ, ఖాదర్, గౌస్, ఖాదర్ వలీ, అహ్మద్ బాషా, మసూద్, అల్తాఫ్, జిలాని, ఉన్నం వీరాస్వామి, అల్లం వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఘనంగా బక్రీదు వేడుకలు

ప్రజాశక్తి ఉలవపాడు

ఉలవపాడులో బక్రీద్ పండుగ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం నాడు ఉదయం 9 గంటలకు ఈద్గా లో ఇమామ్ ప్రత్యేక ప్రార్ధనలో నిర్వహించారు. మసీద్ ఇమామ్ బక్రీద్ పర్వదినం పవిత్రతను గురించి వివరించారు. బక్రీదు రోజు కుర్బానీ యొక్క పవిత్రత దాని ప్రాధాన్యత గురించి ఆయన పేర్కొన్నారు.

'కంచర్ల' శుభాకాంక్షలు

ముస్లిం సోదులకు కళాశాల అధ్యాపక, అధ్యకేతర సిబ్బందికి, విద్యార్థులకు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో బక్రీద్ శుభాకాంలు తెలిపారు.కరుణ, త్యాగం, భక్తి విశ్వాసాలకు ప్రతీక బక్రీద్ అని తెలిపారు.



ఉలవపాడులో ప్రార్తనలు చేస్తున్న ముస్లిములు



ధ్యానంలో ఉన్న విద్యార్థులు

ధ్యానంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-కందుకూరు : శ్వాస మీద ధ్యాస పెట్టి ధ్యానం చేస్తే శరీరంలోని కణాలకు కూడా శక్తి వస్తుందని పిరమిడ్ మాస్టర్ టి.ఎస్.ఆర్ మూర్తి విద్యార్థులకు ఉద్బోధించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలోని రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో గర్ల్స్ హాస్టల్ విద్యార్థులతో వారు ధ్యానం చేయించారు. ధ్యానం వలన జ్ఞాపకశక్తి మెరుగుపడటంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న వక్తలు

అనంతలక్ష్మి, శ్రీరాముల సంస్మరణ సభ

ప్రజాశక్తి-నెల్లూరు

నేత్ర, దేహదాతలైన సింగమనేని అనంతలక్ష్మి, ఘట్టమనేని శ్రీరాముల సంస్మరణ సభ నెల్లూరు దర్గామిట్ట, పోలీసు కాలనీలో జరిగింది. సభకు ప్రముఖ న్యాయవాది అబ్బాయి రెడ్డి అధ్యక్షత వహించారు. వక్తలు ప్రముఖ కవి, అనంతలక్ష్మి మేనల్లుడు కె.దయానంద్, వారి సమీప బంధువు కె,బాలచంద్రన్, పౌర హక్కుల సంఘం నాయకులు ఎల్లంకి వెంకటేశ్వర్లు, న్యాయవాది బ్రహ్మం, ప్రజా సైన్స్ వేదిక నాయకులు జి. మాల్యాద్రి, పినాకిని దేహ సమర్పకుల సంస్థ వ్యవస్థాపకులు తిక్కవరపు సుకుమార్ రెడ్డి పాల్గొన్నారు. మానవ సమాజ వికాసానికి, మెరుగైన వైద్య విద్యకు దేహ దానం, అవయవ దానం అవసరమన్నారు. అద్భుతమైన మానవ దేహాలకు అంటు ముట్టు అంటగట్టొదని, కీర్తిశేషులు సింగమనేని వెంకటేశ్వర్లు బాటలో పయనించిన వారి సతీమణి అనంతలక్ష్మి, గట్టమనేని శ్రీరాములు ధన్యజీవులన్నారు. వారిరువురినీ అత్యంత గౌరవ ప్రదంగా, ఎంతో భాధ్యతగా కడవరకు చూచి, వారి ఆశయాలను నెరవేర్చిన ఎస్ వెంకటేశ్వర్లు అభినందనీయులని ఉపన్యసించారు. సభలో శ్రీరాములు కుమార్తెలు శివకుమారి, లక్ష్మి, అల్లుళ్ల ఎస్, వెంకటేశ్వర్లు, తిరుపతి స్వామి, బంధువులు పాల్గొన్నారు.

పల్లా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన గాజువాక ఎంఎల్ఏ పల్లా శ్రీని వాసరావు యాదవ్‌కు కందుకూరు టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాస్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో విశాఖపట్నం పార్లమెంట్ పార్టీ అధ్యక్షునిగా సమర్థవంతంగా పనిచేసిన ఆయని ఈ నూతన బాధ్యతను విజయవంతంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ టిడిపి అధ్యక్షుడిగా యాదవును నియమించడం సంతోషకరమన్నారు. . చంద్రబాబుకి బీసీలపై ప్రత్యేక అభిమానం ఉందని చెప్పడానికి ఈ నియామకం ఓ ఉదాహరణ అన్నారు.



ముచ్చు శ్రీనివాసరావు, టిడిపి నేత

కేశవరావు, శ్రీనివాసులకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు

చక్కా వెంకట కేశవరావు , రవ్వా శ్రీనివాసులకు గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా కందుకూరు వాసవి నగర్‌లో మురారిశెట్టి సుధీర్, కొత్తూరి సుధాకర్,కోటా కిషోర్,లైఫ్ స్టైల్ చిట్టి ఆధ్వర్యంలో కందుకూరు నగర ఆర్యవైశ్యుల సహాయ సహకారంతో న్యాయవాది చిన్ని బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారిద్దరని ఘనంగా సన్మానించారు. వారు చేసిన సేవా కార్యక్రమాలను గురించి సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన ఆర్యవైశ్యులకు తిలక్ వివరించారు. సన్మాన గ్రహీతలు చక్కా వెంకట కేశవరావు, రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ గౌవరవ డాక్టరేట్ రావటం పట్ల తమకు సామాజిక బాధ్యతను మరింత పెంచిందని, ఇప్పటి లాగానేసేవా కార్యక్రమాల్లో అందరి సహాయ సహకారంతోముందుకు సాగుతామని తెలిపారు. సన్మాన గ్రహీతల గురించి కాకుమాని ప్రవీణ్ కుమార్, నూకల సుబ్బారావు ఉపన్యసించారు. అనంతరం డాక్టర్ చక్కా కేశవను, డాక్టర్ రవ్వా శ్రీను ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేశారు. సభా కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన తిలక్ ను మురారి శెట్టి వెంకటేష్, వేమూరిసుధాకర్ ఘనంగా సన్మానించారు. కార్యమ్రకంలో వాసవి నగర్ కమిటీ వారు, కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



కారును ఢీకొన్న పులి


ప్రమాదానికి గురైన కారు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కదిరినాయుడు పల్లి అటవీ ప్రాంతంలో నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై కారుపై పెద్దపులి ఢీకొన్న ఘటన కలకలం రేపింది. వివరాల మేరకు.. బద్వేల్ నుండి ఐదుగురు వ్యక్తులు కారులో నెల్లూరు వెళ్తుండగా పెద్దపులి రోడ్డు దాటే క్రమంలో వేగంగా వస్తున్న కారును ఢీకొట్టింది. భయాందోళనకు గురైన కారుడ్రైవర్ బ్రేక్ వేయడంతో కారు పెద్దపులిని కొంతదూరం ఈడ్చుకెళ్లడంతో పులి కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. అనంతరం ఊపిరి పీల్చుకొని అటవీ ప్రాంతంలోకి వెళ్లిపోయింది. కారులో ఉన్నవారు ఆందోళనకు గురయ్యారు. వారంతా సురక్షితంగా ఉన్నారు. ఈ సంఘటనలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమయింది. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారి రవీంద్ర ఘటనా స్థలానికి వెళ్లి కారణాలు తెలుసుకొని సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సంఘటనతో అటవీ ప్రాంతంలోని ప్రజలు ఉలిక్కిపడ్డారు.



కసుమూరు దర్గాలో ఎంఎల్ఎ సోమిరెడ్డి పూజలు

ప్రజాశక్తి-వెంకటాచలం

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కసుమూరు మస్తాన్ వలి దర్గాను సోమవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దర్శించుకున్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిచిన శుభ సందర్భంగా సోమిరెడ్డి కసుమూరు దర్గాను దర్శించుకోవడం విశేషం. పూలవర్షంగా, మేళ తాళాల నడుమ సోమిరెడ్డికి దర్గా ముజావర్లు, స్థానికులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దర్గా ప్రధాన మార్గంలోని దుకాణదారులను, స్థానికులను ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం దర్గా వద్ద భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మస్తాన్ స్వామివారికి సోమిరెడ్డి దుప్పటి, పూల చాదర్ తదితర పూజ సామగ్రిని సమర్పించారు. అనంతరం దర్గా పూజారులు సోమిరెడ్డి పేరిట ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సోమిరెడ్డి మాట్లాడుతూ కసుమూరు దర్గాకు దక్షిణ భారతదేశంలోనే ప్రత్యేకమైన విశిష్టత, భక్తుల ఆదరణ ఉందన్నారు. ప్రతినిత్యం స్వామి వారిని వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకుంటారన్నారు. అంతటి విశిష్టమైన దర్గా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట ఎన్‌డిఎ కూటమి నేతలు, కార్యకర్తలు, దర్గా ముజావర్లు, స్థానిక నేతలు తదితరులున్నారు.



విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు

2024 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తీర్ణులైన అగ్నికుల క్షత్రియ విద్యార్థులకు జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సోమవారం నగరంలోని మూలాపేట వీరశైవ కళ్యాణమండపంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. 592 మార్కులు సాధించిన యశ్వంత్‌కు ప్రథమ బహుమతిగా రూ.10వేలను అందజేశారు. 588 మార్కులు సాధించిన నెల్లూరు కుందనలక్ష్మికి రూ.5వేల ద్వితీయ బహుమతిని అందజేశారు. 575 మార్కులు సాధించిన మోసాటి లోకేష్‌కు తృతీయ బహుమతిగా రూ.3వేలను అందజేశారు. మిగిలిన 55మంది విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాము, శివశంకర్ ఆధ్వర్యంలో జరిగింది. డాక్టర్ ఆర్ వి తమిళ్‌సెల్వి, డాక్టర్ భవానిలక్ష్మీ, డాక్టర్ వేణుసౌజన్యలక్ష్మీ, డాక్టర్ ఎం.వెంకటరావ్, పూజారి కామేశ్వరి, డాక్టర్ పవన్‌కుమార్, ఆరంబాకం వేణుగోపాల్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, దాతలు ఉదయగిరి శ్రీధర్, గోపాల్, జి.చంద్రశేఖర్, కె.మురళిమోహన్, శ్రీధర్, పూజారి శ్రీనివాసులు, ఎం.సుధీర్, సిహెచ్ కామేశ్వరరావు, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల్లో 'కాకర్ల'కు ఆహ్వానం

ప్రజాశక్తి-ఉదయగిరి

వెంగమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాలకు ఎంఎల్ఎ కాకర్ల సురేష్ కి దేవస్థాన ప్రధాన అర్చకులు సిబ్బంది వెంగమాంబ ప్రతిమతో ఆహ్వానం పలికారు. సోమవారం వింజమూరు మండలంలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో ఆయనకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసి యున్న వెంగమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాలకు రావాలని ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు దేవస్థానం మండల తరఫున ప్రధాన అర్చకులు పెద్ద భద్రయ్య సీనియర్ అసిస్టెంట్ మహేష్, ఉద్యోగి పచ్చువ వెంగయ్యలు ఆహ్వాన పత్రికను వెంగమాంబ తల్లి ప్రతిమను అందజేసి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మేకపాటి మాల్యాద్రి నాయుడు పాల్గొన్నారు.

పేరంటాలమ్మ ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి



అంగరంగ వైభవంతో మొదటి రోజు అడవి పేరంటాలమ్మ ఉత్సవాలు ప్రారంభమైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని గన్నేపల్లి పంచాయతీలో అడవి పేరంటాలమ్మ ఉత్సవాలు ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యా యన్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం మిట్టపల్లి గ్రామం నుంచి గొడుగుల ఉత్సవం ప్రారంభించి మేళా తాళాలతో గడ్డంవారిపల్లి రామాలయానికి అమ్మవారి విగ్రహం చేరుకున్నాయి. అక్కడ అమ్మవారికి ప్రత్యేక నైవేద్యం తయారు చేసి కొమ్ము, డప్పు, వాయిద్యాలతో అమ్మవారికి ప్రత్యేక వాహనాలపై ఊరేగింపుగా విద్యుత్ దీపాల అలంకరణతో బాణసంచాలు నడుమ మంగళ వాయిద్యాలతో ఆలయానికి చేరుకుందన్నారు. ఈ ఉత్సవాలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. నేటి నుండి జరిగే కార్యక్రమాలకు భక్తులు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని నిత్యం అన్నదానం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

వాసిలి సచివాలయానికి తాళం

అద్దె చెల్లించే వరకూ తాళం తీసేది లేదంటున్న యజమాని

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని వాసిలి గ్రామ సచివాలయం సుమారు పది రోజుల నుండి మూతపడి ఉంది. అద్దె చెల్లించేవరకూ తాళం తీసేది లేదంటూ భవనం యజమాని తెలియజేస్తున్నారు. పాఠశాలలో వేసవి సెలవులు ముగియనుకొని పునఃప్రారంభం కావడంతో విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం అవసరం ఉన్న సమయంలో సచివాలయం మూతపడడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సచివాలయం వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి అద్దె భవనంలోనే నిర్వహణ కొనసాగుతున్నారు. సచివాలయ భవనం యజమానికి సకాలంలో అద్దెలు చెల్లించకపోవడంతో రూ.85వేల వరకు అద్దెబకాయిలు నిలబడి


తాళం వేసిన వాసిలి గ్రామ సచివాలయం

పోవడంతో గతంలోనూ అద్దెబకాయిలు కట్టాలని యజమాని అడగ్గా.. అప్పట్లో గ్రామ వైసిపి నాయకులు తమవది హామీ అనడంతో కొనసాగుతూ వచ్చింది. ఎన్నికల్లో వైసిపి ఓడిపోవడంతో ఆ పార్టీ నాయకులు మాకు తెలియదంటూ చేతులెత్తేశారు. దాంతో యజమాని అధికారులను బకాయిల విషయం అడిగారు వారి నుంచి భరోసా లభించలేదు. దాంతో తాళాలు వేశారు. గ్రామంలో ప్రభుత్వ భవనాలు ఉన్నాయి. వాటిలో సచివాలయం తరలించాలని కాని సిబ్బంది తాళాలు అడిగారు బకాయిలు చెల్లించే వరకు తాళాలు ఇచ్చేది లేదని యజమాని కరాఖండిగా చెప్పారు. దాంతో పది రోజులుగా సచివాలయం కార్యకలాపాలు నిలిచిపోయాయి.

సచివాలయ సమస్య పరిష్కరిస్తాం..
బాలాజీ నాయక్, ఎంపిడిఒ

సచివాలయం మూతపడలేదు. అద్దె బకాయిల విషయం యజమానులతో మాట్లాడాం. గ్రామంలోని ప్రభుత్వ భవనాలు ఉన్నాయి. 1, 2 రోజుల్లో ప్రభుత్వ భవనంలోకి సచివాలయాన్ని తరలించే ప్రయత్నం చేస్తున్నాము.

టిడిపి విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి భారీ విజయాన్ని సాధించడంతో మండలం పెగళ్లపాడులో స్థానిక టిడిపి నాయకులు డబ్బుగొట్టు తిరుపతయ్య (బ్రదర్) ఆధ్వర్యంలో ఆలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్లపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాణా సంచి కాల్చి కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు జన్నర్ నాయుడు, మాజీ అధ్యక్షులు నారాయణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి గెలుపు కోసం, నియోజకవర్గంలో ఆనం గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. వైసిపి పాలనలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. మళ్లీ ప్రజాపాలన మొదలైంద


సంబరాలు జరుపుకుంటున్న టిడిపి నాయకులు

న్నారు. కనిపించని అభివృద్ధి దేవాదాయ శాఖ మంత్రి ఆనం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మండలాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అరికట్ల పుల్లయ్య, మధుసూదన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, రాటకొండ లక్ష్మయ్య, అమర్నాథ్‌రెడ్డి, ఎలగాల వెంకటేశ్వర్లు, నాగేశ్వర్ రావు, ముప్పాళ్ల వెంకట్ చౌదరి, కొండయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


మంత్రి ఆనంకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న జర్నలిస్టు నాయకులు

మంత్రికి 'ఎపిడబ్ల్యుజెఎఫ్' శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి నగరానికి వచ్చిన ఆనం రామనారాయణరెడ్డిని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకున్న ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి శాలువా కప్పి, పూలబొకేను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టు యూనియన్ నాయకులు తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు. ఈ అంశంపై స్పందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు అయిన అనంతరం జర్నలిస్టు యూనియన్ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గుర్తించారని, తప్పనిసరిగా సమస్యలను పరిష్కరిస్తారని, జర్నలిస్టు కుటుంబాలకు తమ ప్రభుత్వం న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకులు పి.బాలకృష్ణ, కె. సుధాకర్, శ్రీధర్ రెడ్డి, సిహెచ్.వి. భువనేశ్వర్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కళాకారుడు షేక్.బాబు సంతాప సభ

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్రస్థాయి కళాకారుడు కామ్రేడ్ షేక్ బాబు సంతాప సభ 19వ తేదీ డాక్టర్ రామచంద్ర రెడ్డి భవనంలో జరుగునని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి గండవరపు శేషయ్య ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి కళాకారులు, పిఎన్ఎం నాయకులు, తదితరులు పాల్గొనాలని కోరారు.

కాకర్ల సురేష్‌కు సత్కారం

ప్రజాశక్తి-ఉదయగిరి

నియోజకవర్గ ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు లీగల్ సెల్ అధ్యక్షులు సంధి రెడ్డి రామారావు ఘనంగా ఉత్కారం చేశారు. సోమవారం వింజమూరు మండలంలోని బొమ్మరాజు చెరువుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో లీగల్ సెల్ అధ్యక్షులు సంధిరెడ్డి రామారావు మర్యాద పూర్వకంగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌ను కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ఎవరికీ రాని అత్యధిక మెజారిటీ నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు వచ్చిందని అందుకు తన కష్టమే తనకు విజయం చేకూర్చిందన్నారు. నియోజకవర్గంలో రెండున్నర యేళ్ల క్రితం వచ్చి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు యువత యువకులకు వృత్తి విద్య నైపుణ్యం శిక్షణ తరగతులు పేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు ఆపదలో ఉన్న అభాగ్యులకు ఎందరుకు తన వంతు ఆర్థికసాయం అందించడం


కాకర్ల సురేష్‌కు సత్కారం చేస్తున్న నాయకులు

అలాగే ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం ద్వారా వైద్య సేవలు అందించడం అవ్వ తాతలకు అనేకమందికి కంటి ఆపరేషన్లు చెవిటి మిషన్‌లు ఇలా అనేక విధాలుగా చేసినటువంటి సేవా కార్యక్రమాలు ప్రజలు గుర్తుంచుకొని అత్యధిక మెజారిటీతో గెలిపించారని గుర్తు చేశారు. నాయకులు కార్యకర్తలు ప్రజలు ఆయనపై విశ్వాసం చూపించి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయగలరని విశ్వసిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తులసీరామ్, న్యాయవాదులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట

దాసరి సునీల్ ఆధ్వర్యంలో బోగోలు పంచాయతీ కార్యాలయం పక్కన ఆల్‌ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఎపి స్టేట్ చీఫ్ గంగన్న చేతుల మీదగా సోమవారం ప్రారంభించారు. అనంతరం జాతీయగీతం ఆలకించారు. ఈ సందర్భంగా ఎపి స్టేట్ చీఫ్ గంగన్న మాట్లాడుతూ ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్‌ను 1987లో స్థాపించడం జరిగిందని, అప్పటి మాజీ రాష్ట్రపతిగా పనిచేసిన జ్ఞానే సింగ్‌ను చైర్మన్‌గా సుప్రీంకోర్టు జడ్జీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు.

ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ పేరు మీద నార్త్ ఇండియాలో పేదలకు ఉచితంగా హాస్టల్స్, స్కూల్స్, హాస్పిటల్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. సంఘంలో వ్యక్తులకు


హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సభ్యులు

ఉన్న హక్కులకు భంగం కలిగితే వారు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపితే విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తారన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దాసరి.శివ సాగర్ కుమార్, షకీలా, మల్లికార్జున, శ్రీనివాస్, ఫణి రావు, జిల్లా చీఫ్ దాసరి సునీల్, ఒఆర్‌జి సెక్రటరీ దాసరి తిరుమలరావు, ఆఫీస్ సెక్రటరీ మల్లి సురేష్, జాయింట్ సెక్రటరీ బత్తుల రవిచంద్ర, సెక్రటరీ షేక్ నూరుద్దీన్ పాల్గొన్నారు.


పనులకు శంకుస్థాపన చేపడుతున్న మంత్రి ఆనం

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిలలోని పరమానంద త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారితో కలిసి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన యాగశాల ప్రారంభం, నూతనంగా నిర్మించిన వేద పాఠశాల నిర్మాణానికి భూమిపూజ, మాతశ్రీ అలివేలు మంగతాయారమ్మ తదియారాధన మండపం ప్రారంభోత్సవ కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. ఆయనవెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

అవినీతి రహిత సమాజానికి కృషి

ప్రజాశక్తి -కావలి



అవినీతి వ్యతిరేక చట్టాలపై అవగాహన పెంచుకొని గాంధీజీ కలలు కన్న అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని లోక్‌సత్తా ఉద్యమ నేత ఎం.మాలకొండా రెడ్డి కోరారు. ఆయన మాట్లాడుతూ అవినీతి వెతిరేక చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. దేశ ఆర్థిక, రాజకీయ, సామజిక పురోగతికి అవినీతి ఒక ప్రధాన అవరోధము అని తెలిపారు. ముఖ్యంగా అవినీతిని నియంత్రించడానికి కేంద్ర స్థాయిలో సి.వి.సి, సి.బి.ఐ, లోక్‌పాల్ రాష్ట్రస్థాయిలో ఎ.సి.బి, సి.ఐ.డి, లోకయుక్తా ద్వారా అవినీతిని నిర్మూలించడానికి కృషి చేస్తున్నారన్నారు. లంచం ఇవ్వడం తీసుకోవడం నేరం అని తెలిపారు. పెరుగుతున్న అవినీతిని నియంత్రణ చేయడానికి ప్రజాప్రతినిధులు, పౌర సంస్థలు నిరంతరం కృషి చేయాలని కోరారు.

పలుచోట్ల బక్రీద్ వేడుకలు


మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల వ్యాప్తంగా బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను మర్రిపాడు, నందవరం, పిఎన్ పల్లి, నాగినేనిగుంట, పల్లవోలు, కృష్ణాపురం గ్రామాల్లో ముస్లిములు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఈద్గాలు, మసీదుల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ప్రతిఒక్కరూ సేవాగుణం, దానగుణం అలవర్చుకోవాలని ముస్లిం పెద్దలన్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : త్యాగానికి ప్రతీకైన బక్రీద్ వేడుకలను ముస్లిం మత పెద్దల ప్రత్యేక ప్రార్థనలతో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదినంను నిర్వహించారు. సోమవారం స్థానిక ఈద్గాలో బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయగిరితో పాటు పరిసర ప్రాంతాల నుంచి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో తరలి రాగా, మతపెద్ద బక్రీద్ పర్వదినం ప్రాముఖ్యతను బక్రీద్ ఉద్దేశం స్వార్థం, రాగద్వేషాలు వదిలిపెట్టి త్యాగగుణం పెరగాలని సందేశాన్ని వివరించి ఖురాన్ సందేశాన్ని వినిపించారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని శు భాకాంక్షలు తెలుపుకొన్నారు.

ముస్లిములకు కాకర్ల బక్రీద్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరి



బక్రీద్ పర్వ దినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీ మణులకు ఎంఎల్ఎ కాకర్ల సురేష్ బక్రీద్ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ పండుగను ముస్లీం సోదర సోదరీమణులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ కోరారు. ప్రతిఒక్కరూ దేవుడిపై విశ్వాసం ఉంచి సన్మార్గంలో జీవించాలని ఈద్ అల్ అదా తెలియజేస్తుందని, తమకు ఉన్నదాంట్లో నుంచి ఇతరులకు పంచి పెట్టే దాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ కలుగజేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ముస్లిములందరూ ఈ పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని, నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులపై అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.


ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో బక్రీద్ పండుగ ఘనంగా నిర్వహించారు. సోమవారం బిఎస్ఆర్ సెంటర్‌లోని ఈద్గా వద్ద అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దైవప్రవక్త ఇబ్రహీం మహోన్నత వ్యక్తిని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారు. త్యాగనిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమన్నారు. ధనిక, పేద తారతమ్యం లేకుండా రాగదేశాలకు అతీతంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలో సోమవారం ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు రెండవ అత్యంత పవిత్రమైన ముస్లిం పండుగ ఈద్-ఉల్-జూహ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఈద్గా మైదానంలో ఈద్-ఉల్-జూహ ప్రార్థనలకు వచ్చే వారితో ప్రాంగణం సందడిగా మారాయి. మండలంలోని అన్ని గ్రామాలలోని ముస్లిం సోదరులు ఈద్గా ప్రాంగణంలో చేరుకుని ఈద్-ఉల్-జూహ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సామూహిక ప్రార్థనల తర్వాత మత గురువు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు జరుపుకునే త్యాగాల పండుగ బక్రీదు దేవుడు చూపిన సత్యమార్గంలో నడవడమే కాకుండా, త్యాగ గుణాన్ని తెలియజేస్తూ, అన్ని గుణాల్లో దాన గుణమే గొప్పదని చాటుతూ నిరుపేద కుటుంబాలకు తమ శక్తిమేరకు దానధర్మాలు చేస్తూ కొంతమందికైనా ఆకలి తీర్చి సంతృప్తినిచ్చే ధార్మిక చింతనల కలయికే ఈద్-ఉల్-జూహ విశిష్టతని, కరుణకు సమానత్వానికి దాతత్వానికి ప్రతిక అన్నారు. ప్రార్థనలకు ఎలాంటి సమస్య తెలపకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.


కావలిలో..

ప్రజాశక్తి-కావలి : "త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్" అని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం పలువురు ముస్లిం సోదరులు ఆయన నివాసానికి విచ్చేయగా వారందరికీ ఆయన బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈపండుగ జరుపుకుంటున్నా రన్నారు. ప్రవక్తల అచంచలమైన దైవభక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవునిపై విశ్వాసంతో సన్మార్గం లో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ముస్లిములందరూ ఈ పండుగను సంతోషంగా నిర్వహించు కోవాలని, నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులపై అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ

ప్రజాశక్తి-వెంకటాచలం : మండలంలోని ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నూతన వస్త్రాలను ధరించి మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కసుమూరు మస్తాన్ వలి దర్గాలో పడమటి వాకిలి తెరిచారు. ప్రతి బక్రీద్ పండుగ నాడు ఈ వాకిలిని తెరుస్తారు. ఈ వాకిలి ద్వారా దర్గా లోనికి వెళ్లి మస్తాన్ స్వామి వారి సమాధిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో పడమటి వాకిలి ద్వారా భక్తులు దర్గాలోనికి వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు.


ప్రార్థనలు చేస్తున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

ముస్లిములకు అండగా ఉంటా..: ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి పడుగుపాడులోని బుడనశావలి, బుచ్చిరెడ్డి పాళెంలోని ఈద్గాలలో ముస్లిం సోదరులు ఆత్మీయ స్వాగతం పలికారు. బక్రీద్ పండుగను పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలలో పాల్గొని మత పెద్దల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రంజాన్‌మాసంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇఫ్తార్ విందులతో ఆదరించి తనను కోవూరు ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిపించిన ముస్లిం సోదర సోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. అల్లా ఆశీర్వాదాలతో నియోజక వర్గ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని ముస్లిం సోదరులకు అభయమిచ్చారు. బక్రీద్ పండుగ సందర్భంగా మసీదులు, ప్రత్యేక ప్రార్థనలు జరిపే ఈద్గాల వద్ద పారిశుధ్యం, ఇతర సౌకర్యాలకు సంబంధించి అధికారులను ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వచ్చే బక్రీద్ నాటికి బుచ్చిరెడ్డిపాళెంలోని ఈద్గా మరమ్మతులు చేయిస్తానని హామీనిచ్చారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.



అదుపుతప్పి వ్యాను బోల్తా..

ప్రజాశక్తి-వరికుంటపాడు

కనిగిరి నుండి బద్వేల్‌కు వెళ్తుండగా ప్రమాదవశాత్తు రామాపురం సమీపంలోని జాతీయ రహదారిపై బోల్తా పడింది. పుచ్చకాయలు చల్లాచెదురుగా జాతీయ రహదారిపై పడ్డాయి. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. పుచ్చకాయలు తీసుకునేందుకు ప్రజలు పోటీపడి ఎవరికి వాళ్లుగా ఎత్తుకుపోయారు.



గంగమ్మకు పొంగళ్లు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం గంగతిప్ప వద్ద వెలసిన గంగమ్మకు ఆదివారం రాత్రి గ్రామ పొంగళ్ళు పెట్టారు. ఈ కార్యక్రమానికి కావలి మాజీ ఎఎంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మకు ఐదేళ్లకు ఒకసారి గ్రామస్తులు ఘనంగా తిరునాళ్ల నిర్వహిస్తారని, దేవుని కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి పాల్గొన్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో యాదవ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరావు, బిజెపి వింజమూరు యువ నాయకుడు మధు, బిజెపి బోగోలు మండల అధ్యక్షులు నూకశని శ్రీనివాసులు యాదవ్, డాక్టర్ మద్దిబోయిన శేషాద్రి యాదవ్, టిడిపి బోగోలు మండలం యువ నాయకుడు మద్దిబొయిన వెంకటేష్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.